


# నవభూమి వరంగల్
అనుబంధం

08 ఏప్రిల్,2025 మంగళవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


### రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంచడమే

# కాంగ్రెస్ లక్ష్యం

- 5వ రోజు ముమ్మరంగా కొనసాగుతున్న పాదయాత్రలు
- పాదయాత్రలో ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు



**కాటారం,ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:**ఎఐసిసి, టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు సోమవారం రోజు కాటారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజున జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.కాటారం,గారెపల్లి గ్రామాలలో పుర వీధుల్లో తిరుగుతూ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు.. మహాత్మాగాంధీ,అంబేద్కర్ ల రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అని పేర్కొన్నారు.ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందన్నారు.జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.ఈసంధర్భంగా ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, దుద్దిల్ల శ్రీనుబాబు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం రాఘవరెడ్డి, శ్రీనుబాబు లు మాట్లాడుతూ.. బీజేపీ పాలనలో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ సమానత్వం హక్కు లను కలరాస్తూ మహాత్మ గాంధీ చూపినటువంటి శాంతి అహింస సిద్ధాంతాలను విస్మరిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడు కునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదముతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈ కార్య క్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,మాజీ ఎంపీటీసీ ఉడుముల విజయ రెడ్డి,అయిత శకుంతల,కుంభం రమేష్ రెడ్డి,కొట్టే ప్రభాకర్, కడారి విక్రమ్,మంత్రి నరేష్,వొన్న వంశ వర్ధన్ రావు,గద్దె సమ్మిరెడ్డి,అజీజ్ ఖాన్,అమీర్ ఖాన్,సుందిళ్ల ప్రభుదాసు, బీరెల్లి మహేష్,మాచర్ల రాజేందర్,పసుల మొగిలి,గోనె మహేష్,రాజ్ కుమార్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజల సమస్యలను వెంటనే

# పరిష్కరించాలి

- సీఎం ప్రజావాణి దరఖాస్తులను తక్షణం పరిష్కరించాలి
- కార్యక్రమంలో అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్
- జిల్లాఅదనపు కలెక్టర్(రెవెన్యూ)రోహిత్ సింగ్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 7** ప్రజల సమస్యలను వెను వెంటనే పరిష్క రించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) రోహిత్ సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద పలు సమస్యలపై అందించిన దరఖాస్తులను స్వీకరించారు.బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామం పరిధి లోని రామచంద్ర గూడెంలో10 సంవత్సరాల క్రితం రైతులు 60 ఎకరాలలో నీలగిరి చెట్లు సాగు చేస్తున్నారు. తద్వారా పరిసరాల్లోని సన్న,చిన్నకారు రైతుల వ్యవసాయ భూములకు వేసుకున్న బోర్లలో నీరు ఇంకి పోతున్నదని, చెట్లు తొలగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.దేవరపల్లి మండలం కు చెందిన గోలి సోమిరెడ్డి వారసత్వ భూమి సర్వే నెంబర్లను సరిచేయాలని దరఖాస్తును అందించారు.లింగాల గణపురం మండలం నేలపోగుల రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్435/ 4 లోని 20 కుంటల భూమి, ఇల్లును తల్లి భూలక్ష్మి అక్కస్వరూపకు పట్టా చేసిందని, వారసత్వ హక్కుగా రావలసిఉన్నదని న్యాయం చేయ వలసిందిగా పసునూరి సమ్మయ్య విజ్ఞప్తి చేశారు.రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామానికిచెందిన వారాలవెంకటనారాయణ తండ్రి యాదగిరి సర్వేనెంబర్ 56/ బి/ 1 లో ఒక ఎకరం 22 కుంటల వారసత్వ భూమి 2000సంవత్సరం నుండి ధరణి వచ్చేనాటికి పట్టాఉందని, ధరణి పట్టా పుస్తకంలో అసైన్డ్ భూమి అని నమోదయినందున మార్పు చేయగలరని దరఖాసు అందించారు.లింగాల గణపురం మండలం సిరిపురం గ్రామానికి చెందిన బొడిగ లక్ష్మయ్య భూమి సర్వే నెంబర్ 230/ 82లో హైటెన్షన్ లైను కొరకు సర్వే చేసి నిర్మాణం చేస్తున్నారని, పరిహారం కొరకు సంప్రదించగా ఆయొక్క భూమి రైతులదని పరిహారం అందకుండా అధి కారులు జాప్యం చేస్తున్నందున పాస్ బుక్ పరిశీలించి తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈసందర్భంగా స్వీకరించిన 43 దరఖాస్తులను ఆయా సంబంధిత శాఖలకు అందించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులనుఅదనపు కలెక్టర్ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ డే లో ఆర్డిఓ గోపిరామ్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని హనుమంత నాయక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి





**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 07** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సోమవారం నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మాట్లాడుతూ..రానున్న స్థానిక సమరంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరు కలిసి కట్టుగా పని చేసి,మండలంలోని అత్యధిక సర్పంచ్,ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరి కృష్ణ మూర్తి,కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యకాంత రావు, ఎస్సి సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్,మాజీ జెడ్పీ కో ఆప్షన్ మెంబెర్ మహ్మద్ మధార్,సీనియర్ నాయకులు పెనుగొండ రమేష్,భాస్కర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్,ఐలేష్ యాదవ్,మహిళ నాయకురాలు బండిపెల్లి మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీలో రాపాక

### బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 07** నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు..జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, సోమవారం శాతపురం గ్రామానికి చెందిన ఏలూరి వెంకటయ్యకు సీఎం సహాయనిది చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరి కృష్ణమూర్తి, మాజీ జెడ్పీ కో ఆప్షన్ మెంబెర్ మహ్మద్ మధార్,శాతపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన కృష్ణ మూర్తి, సీనియర్ నాయకులు ఏలూరి యాకన్న, పన్నీరు వెంకన్న,గోనె మహేందర్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదాసు హరిష్ గౌడ్,నలమాస రమేష్, మేడారపు సుధాకర్, మారుజోడు సంతోష్, పసులాది ప్రశాంత్,వేల్పుల రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



### రాజీవ్ యువ వికాసం పథకంపై

# ప్రత్యేక దృష్టి పెట్టాలి: జిల్లా కలెక్టర్





**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 7, నవభూమి ప్రతినిధి:** జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వినతి పత్రాలు సమర్పించగా, వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేసవికాలం నేపథ్యంలో త్రాగునీరు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ, నమోదు వివరాలను ప్రత్యేకంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.కురవి మండలం రాజోలు గ్రామానికి చెందిన తాటిపాముల వర్ధయ్య తన భార్య ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్నపుడు ప్రమాదవశాత్తు మృతి చెందినట్టు పేర్కొని ఆర్థిక సహాయం కోరగా, తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గూడూరు మండలం ఏపూరి గ్రామానికి చెందిన బానోతు చందు తన ప్రాంతంలో అక్రమంగా నిర్మించిన ఫంక్షన్ హాల్ పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. తొర్రూరు మండలం కాకతీయ కాలనీకి చెందిన దాసరోజు వినోద రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఉపాధి కల్పించాలని కోరారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, రాజీవ్ యువ వికాసం పథకంలో వారికి ప్రాధాన్యత కల్పించాలని, గిరిజన జర్నలిస్టుల పిల్లలకు ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో విద్యా అవకాశాలు కల్పించాలని వినతులు అందాయి. ఈ రోజు రెవెన్యూ విభాగానికి 37, డిఆర్డిఏకు 5, వ్యవసాయానికి 3, బీసీ వెల్ఫేర్‌కు 2, పంచాయతీరాజ్‌కు 4 దరఖాస్తులు సహా మొత్తం 75 దరఖాస్తులు అందాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి ఎం.నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డివిహెచ్ఓ డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డిహెచ్ఓ జి.మరియన్న, డిపిఓ హరిప్రసాద్, డిడబ్ల్యూఓ దేశీరామ్, మెప్మా పీడీ విజయ, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిడబ్ల్యూఓ ధనమ్మ, ఏడి మైనింగ్ వెంకటరమణ, మత్స్యశాఖ అధికారి వీరన్న, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, ఏడి రాజేశం, ఉపాధి కల్పన అధికారి రజిత, ఈడబ్ల్యూఐడిసి డిఈ అరుణ్ కుమార్, మైనారిటీ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్, ఎల్డిఎం మూర్తి, డిఎం మార్కెటింగ్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని మండలాల నుండి ఉప తహసిల్దార్లు, మున్సిపల్ మేనేజర్లు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మాతా శిశుసంరక్షణ

# అత్యంత కీలక అంశం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్



**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఐడీఓసీలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికార కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి ఆరోగ్యం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, మానవ ఆరోగ్య హక్కును కాపాడే దిశగా 1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడిందని, అందుకే ప్రతి ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ సంవత్సరం ఆరోగ్యకర ఆరంభాలు ు ఆశాజనక భవితవ్యాలు అనే నినాదంతో ఈ దినోత్సవం జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు ఆందోళనకరంగా తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో మాతా శిశు సంరక్షణ అత్యంత కీలక అంశమైందన్నారు. తల్లి బిడ్డల ఆరోగ్యం ప్రజారోగ్యానికి ములస్తంభమై ఉండగా, వారి ఆరోగ్యంపై పెట్టుబడులు పెట్టడం కేవలం కుటుంబాల, ప్రభుత్వాల నైతిక బాధ్యత మాత్రమే కాక, సమాన, సుస్థిర, సుసంపన్న భవిష్యత్తు కోసం అవసరమని పేర్కొన్నారు. అనంతరం జిల్లా వైద్యాధికారులతో అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు క్షేత్రస్థాయిలో వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ ప్రమీల రావు, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కె.వి.రాజు, సబ్ యూనిట్ అధికారులు రామకృష్ణ, ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, శ్రీనివాస్, ఎన్‌హెచ్ఎం డీపీఓ నీలోహన, సౌమిత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్షతగాత్రులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు

### తాజా మాజీ జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 07** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో,ఆదివారం వల్మిడి గుట్ట ఆలయ ప్రాంగణంలో ఈదురు గాలులకు గాయపడిన మారబోయన మనస్విని,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్,తాజా మాజీ జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు,సోమవారం ప్రభుత్వ దవాఖానలో పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని సీఎచ్.సీ మెడికల్ ఆఫీసర్ పరమేశ్వరిని కోరారు.అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు బడితురాలుకి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ కార్యకర్తలు దొంతమల్ల గణేష్, బీరెల్లి రవి వర్మ,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన తెలంగాణ వెంకటేశ్వర్లు



**మహాముత్తారం ఏప్రిల్ 7 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని మాదారం గ్రామపంచాయతీకి చెందిన పంతకాని చిన్న సారయ్య తండ్రి పంతకాని పోచయ్య కు రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తెలంగాణ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొర్లకుంట సింగిల్ విండో డైరెక్టర్ మహమ్మద్ అల్లాఉద్దీన్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి వెంకటయ్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకానికి ఎస్సీ విద్యార్థుల దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** 2025-26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థులకు రూ.20 లక్షల స్కాలర్‌షిప్‌ను మంజూరు చేయనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నరసింహస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. యుఎస్ఎ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ దేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ తదితర ప్రొఫెషనల్ కోర్సులకు ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. దరఖాస్తుదారులు తెలంగాణకు చెందిన ఎస్సీ కులానికి చెందినవారు కావాలి. వారి వార్షిక కుటుంబ ఆదాయం రూ.5 లక్షలను మించకూడదు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవడానికి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. టోఫెల్, ఐఈఎల్టీఎస్, జీఆర్ఈ, జీమ్యాట్ పరీక్షల్లో అర్హత సాధించి ఉండాలి. పాస్‌పోర్ట్ మరియు వీసా అర్హత కలిగి ఉండాలి. అలాగే విదేశీ విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందినట్లు రుజువు ఉండాలి. ఒక్క కుటుంబానికి ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తించనుందని చెప్పారు. జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థులు **www.telanganaepass.cgg.gov.in** వెబ్‌సైట్ ద్వారా మే 19, 2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

### పాఠశాల విద్యార్థులకు

# ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాల పంపిణీ

**మంగపేట, ఏప్రిల్ 07(నవభూమి):** పీఎంశ్రీ జడ్పిహెచ్ ఎస్ రాజుపేట్ ,పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బానోత్ బాలాజీ అధ్యక్షత న ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాఠశాల విద్యార్థుల అందరికి ఆంగ్ల ఉపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న చొరవ తో దుర్గం మల్లయ్య వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దుర్గం సూరయ్య రిటైర్డ్ గేజిటెడ్ హెడ్మాస్టర్ తమ దాతృత్వం తో 32 వేల రూపాయలు విలువ చేసే ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలను సోమవారం అందజేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడు తూ ఇంగ్లీషు భాష కేవలం చదువుకోవడం కోసమే కాకుండా ఏ రాష్ట్రానికి, ప్రపంచంలో ఏ దేశానికి వెళ్ళినా కూడా ఆంగ్ల భాష అనేది అతి ముఖ్యం. ఈ పుస్తకం తన యొక్క అనుభవాలను క్రోడీకరించి రాసిన ఈ పుస్తకము చాలా విలువైనది అన్నారు. అదేవిధంగా ఇంగ్లీషు భాష నేర్చుకుంటే ఎక్కడైనా ఏ విధంగానైనా ఉపాధి పొందవచ్చు అన్నారు.సూరయ్య విద్యార్థులను మోటివేషన్ చేస్తూ మోటివేషన్ స్పీకర్ గా కూడా చాలా అద్భుతంగా ఉపన్యసించారన్నారు. వారికి ఈ సందర్భంగా, పాఠశాలకు ఇంత విలువైన పుస్తకాలను అందించినందుకు కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. ట్రస్ట్ ఫౌండర్ సూరయ్య మాట్లాడుతూ ఆంగ్ల భాష అందరూ నేర్చుకోవాలి దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఈ భాష ద్వారా మనం ఉపాధితో పాటు అక్కడ



విషయాలు తెలుసుకోవచ్చు అన్నారు ఇంగ్లీషు భాష నేర్చుకున్నంత మాత్రాన మాతృభాషను మరువద్దన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం ప్రతి విషయంపై అవగాహన పట్టు సాధించాలంటే ప్రతి పుస్తకాన్ని అభ్యసించాలి, నేర్చుకోవాలన్నారు. ఈ పుస్తకాన్ని పాఠశాల స్థాయిలో నేర్చుకునేంత విధంగా సులభతర పద్ధతిలో తయారుచేసిన అద్భుతమైన ఇంగ్లీషు గ్రామర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు అమ్మదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సుమతి మేడం, తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యంతో

# సేవలు నిస్వార్థమైనవి

- భవిష్యత్‌లో లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేయాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సహకారం అందిస్తా
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 7** సమాజ సేవ నాయకత్వం, సంక్షేమ కార్య క్రమాలకు లయన్స్ క్లబ్ అంకితమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.సోమవారం పెద్ద వంగర మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న లయన్స్ క్లబ్ కమ్యూనిటీ భవన భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ,సామాజికసేవే లయన్స్ క్లబ్ లక్ష్యమని వారిసేవలు నిస్వార్థమైనవని పేర్కొన్నారు.1996 నుండి లయన్ క్లబ్ పై అవగహన ఉందని ఎంపీతెలిపారు.లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు విస్తృతచేయాలనే సదుద్దేశంతో పెద్ద వంగరలో భూమి పూజ చేసుకోవడం హర్షినియమన్నారు. లయన్స్ క్లబ్ కొరకు వరంగల్, తొర్రూర్కి వెళ్ళడం సాధ్యంకానివారికి ఇప్పుడు పెద్దవంగర లొనే లైయన్స్ క్లబ్ అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని నిరు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు.ఉచిత కంటి పరీక్షలతో పాటు ప్రయాణ ఖర్చులు అందించడం హర్షినీయం అన్నారు. ప్రస్తుత కాలంలో విద్య, వైద్యం ఎంతో ఖర్చుతో కూడుకున్నదని ఎంపీ పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారాసహకారం అందిస్తానని ఎంపీ డా.కడియం కావ్యస్పష్టంచేశారు.ఎంపీ నిధుల నుండి లైన్స్ క్లబ్ అభివృద్ధికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.లయన్స్ క్లబ్ సేవలు అభినంద నీయమని భవిష్యత్‌లో మరింతగా సేవలు విస్తృతంచేయాలని ఎంపీ అన్నారు.ఈకార్య క్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్ రెడ్డి, పూర్వపు జిల్లా గవర్నర్లు రాజేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జోన్ చైర్మన్ శ్రీదేవి లైన్స్ క్లబ్అధ్యక్షులుఎదునూరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి రేణుక, మాజీ కార్పొరేటర్ మాధవి గారు తదితరులు పాల్గొన్నారు.







# ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

◆ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు

**కాటారం,ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:**అసెంబ్లీ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు స్మారకార్థం ఏర్పాటు చేసిన ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు లు ప్రారంభించారు.దుద్దిళ్ళ శ్రీపాద రావు 26 వ వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఆసుపత్రి వారు కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు గారి 26 వ వర్ధంతి సందర్భంగా కాటారం మండలంలో ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేసినందుకు పుష్పగిరి ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.కంటి చూపు లోపం ఉన్న ప్రతి ఒక్కరు వచ్చి కంటి పరీక్ష చేసుకోవాలని, చికిత్స అవసరం ఉన్న ప్రతి ఒకరికి ఉచితంగా వైద్య సేవలు అందించి కంటి అద్దాలు కూడా ఇస్తారని తెలిపారు.మా కుటుంబంపై మీకున్న ప్రేమానురాగాలకు మేము ఎల్లప్పుడూ సేవకులు గా ఉంటామని,భవిష్యత్తులో మరిన్ని పేద ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలను మీ ముందుకు తీసుకువస్తామని శ్రీను బాబు అన్నారు.అలాగే ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,నియోజకవర్గం యూత్ అధ్యక్షులు చీమల సందీప్,మండల యూత్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,మహా ముత్తారం మండల మాజీ జెడ్పీటిసి లింగమల్ల శారద,వెంకట్ రెడ్డి,కొట్టే ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## వ్యవసాయ మార్కెట్లో క్యాంటీన్తో పాటురైతు విశ్రాంతి

# భవన సౌకర్యాలను కల్పించాలి

◆ జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియ ఆర్గనైజర్ కన్నారపు.పర్సు రాములు

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 7** దేశానికి అన్నదాతలైన రైతన్నలకు జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో క్యాంటీన్తో పాటు విశ్రాంతి భవన%శీ% సౌకర్యాలను ప్రభుత్వం అందజేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందనీ జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా ఆర్గనైజర్ కన్నారపు.పర్సు రాములు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,దూర ప్రాంతాలకు చెందిన రైతులు ప్రతి రోజున పండించిన పంటలను అమ్ముకోవడానికి ఇక్కడకు నిత్యం వస్తూ ఉంటారన్నారు.దేశానికి అన్నం పెట్టే రైతన్నలు ఆకలితో అలమటిస్తూ పస్తులు పడుతూ ఉంటున్నా రన్నారు.అందరి ఆకలిని అన్నదాతలు తీర్చుతున్నారని సకాలంలో పంటలు అమ్ముడుపోనీ సమయంలో అక్కడే నిద్రించి పడుకోవడానికి సరైన వసతి సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎండకు ఎండుతూ వానకు తడిసి ముద్దవుతున్న రైతులను కాపాడవలసిన పూర్తి బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే మార్కెట్ కమిటీ యార్డులో పనిచేసే హమాలీకూలీలు రైతులకోస%శీ% రైతుకార్డును జారిచేసి వారికి మార్కెట్లోక్యాంటీన్ఏర్పాటు చేసి అతితక్కువ ధరకీ భోజనం అందించి ఆకలిని తీర్చ డానికి ఎంతైనా అవసరం ఉన్నదన్నారు. కాబట్టి ప్రభుత్వం ఇట్టి విషయాన్ని వెంటనే గుర్తించి ప్రతి కాలంలో కష్టపడే రైతన్నలపై దయతో సరైన వసతి సౌకర్యాలు లేక అహర్నిసలు నిద్రకు కరువై ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న రైతు గోసలను అర్థం చేసుకొని విశ్రాంతి భవనాన్ని వెంటనే నిర్మించాలన్నారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని మార్కెట్కు శాఖ వారికి ఆదేశాలను జారిచేయాలని జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా(జేఏంఐ)విజ్ఞప్తి చేస్తున్నదని ఆర్గనైజర్ కన్నారపు. పర్సు రాముల ,నేషనల్ కో కన్వీనర్ నరేంద్ర కళాల్ లు కోరుతున్నారు.



# తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**కాటారం,ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మండల రెవిన్యూ కార్యాలయంలో సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో మొత్తం తొమ్మిది దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. తొమ్మిది దరఖాస్తు లలో ఎనిమిది దరఖాస్తులు రెవిన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధించినవి కాగా,ఒక దరఖాస్తు మాత్రం మిషన్ భగీరథ శాఖకు సంబంధించినవి వచ్చినట్లు అధికారులు తెలిపారు.దరఖాస్తులు స్వీకరించిన అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని బాధితుల కు తెలియజేసారు.కాటారం తహసీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ అడ్డూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక,ఇంకా పలు శాఖల అధికారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.




# పేదల ఆకలి తీరుస్తున్న ప్రధానమంత్రి పథకం



**మహాముత్తారం ఏప్రిల్ 7 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో రేషన్ లబ్ధిదారులకు మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అజ్మీర నవీన్ నాయక్ సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశంలో నిరుపేదల ఆకలి తీర్చడానికి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకం కింద దేశంలో పేదలకు ఉచితంగా ఆహార ధాన్యాలు, అర్హత గల లబ్ధిదారులకు ప్రతి నెలా 5 కిలోల సన్న బియ్యం లేదా గోధుమలు ఉచితంగా అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించేది కేవలం ఒక్క కిలో బియ్యం మాత్రమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తున్నాము అంటున్నారు కానీ ఇచ్చేది ఎవరు..ఇచ్చేది ఎంత? అనేది కూడా ఉండాలి కదా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ ఆరు హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయాలని నవీన్ నాయక్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ముత్తారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 07** జిల్లాలోని పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎంఆర్ఓ పొట్టబత్తుల శ్రీనివాస్,కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరాగని కుమారస్వామి,ఐలమ్మ మార్కెట్ చైర్మన్ లావుడ్యా మంజుల భాస్కర్ నాయక్,కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంత రావు,గ్రామ రైతు భాస్కర్ రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్,ఎస్సి సెల్ల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్,మాజీ జెడ్పీ కో ఆప్షన్ మహ్మద్ మధార్,గోనె మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, ప్రభుత్వ అధికారులు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పార్థివదేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**మంగపేట, ఏప్రిల్ 07(నవ భూమి):** మంగపేట మండలం కమలాపురం గ్రామం లో సముద్రాల స్వాతి వాళ్ళ అమ్మ కోమల అనారోగ్యంతో సోమవారం మరణించారు. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలాఅండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,మహిళానాయకురాళ్లు పాల్గొన్నారు.



## పెసా గ్రామ సభల ద్వారానే ఇందిరమ్మఇళ్ల ఎంపిక చేయాలి

### అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు



**మంగపేట, ఏప్రిల్ 07(నవభూమి):**ములుగు జిల్లా మంగపేట మండలం నరసింహసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని శనగకుంట గొందిగూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు పారదర్శకంగా గుర్తించి నిరుపేదలైన నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సోమవారం మంగపేట ఎంపీడీవో బద్రునాయక్ కు మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల కమిటీ మేమో రాండం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నరసింహసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శనిగకుంట గ్రామాంలో గతంలో ఏప్రిల్ 28 తేదీ 2022 లో అగ్ని ప్రమాదం జరిగింది దని వలన 42 గిరిజన కుటుంబాలు రోడ్డున పడ్డాయి ఇల్లు కాలిపోయి కట్టు బట్టలతో మిగిలారు కానీ వారి లో కొందరి పేర్లు లిస్టులో లేకపోవడం బాధాకరం గతంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చిన వారి పేర్లు ఇంటి నెంబర్లు లేనటువంటి వారి పేర్లు బిల్డింగ్స్ ఉన్న వారి పేర్లు గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు వచ్చినవారి పేర్లు ఒక ఇంట్లో ఇద్దరు లేక ముగ్గురు పేర్లు వచ్చినాయి కానీ గతంలో అగ్ని ప్రమాదానికి గురైనటువంటి వారి పేర్లు లేకపోవడం బాధాకరం తక్షణమే ఆ లిస్టులో ఉన్న పేర్లును రద్దు పరిచి పెసా గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగాలి ఆదివాసి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమం లో మన్యసీమ సలహాదారుడు తోలెం నర్సింగరావు, తోలెం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**మంగపేట, ఏప్రిల్ 07(నవ భూమి):** ది రైతు సేవా సహకార సంఘం ద్వారా నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను సోమవారం చైర్మన్ తోట రమేష్, మంగపేట మండల తహసీల్దార్ రవీందర్ కలిసి తిమ్మంపేట, కొత్తపేట,బాలన్నగూడెం,బుచ్చంపేట, బోర్ నర్సాపురం, వాగొడ్డుగూడెం, వాడగూడెం సెంటర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ షాహామీరు జగన్నాథ రావు సొసైటీ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్,డైరెక్టర్లు డేగల ఆదినారాయణ, అచ్చ సత్యం, నర్రా శ్రీధర్ రైతులు శానం నవీన్, ఆకదామోదర్, పూజారి ధనుంజయ్, పూసాల కనకం, మైల శ్రీనివాసు, దుర్గం ఏకాంతరావు, బండపల్లి నరసయ్య, ఏఈఓ గాయత్రి, ఆక మహేష్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల



**మంగపేట, ఏప్రిల్ 07(నవభూమి):**ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామం లో సోమవారం రోజునా ఎఫ్ ఎస్ సి ఎస్ వరి ధన్యం కొనుగోలు కేంద్రామును పి ఎ సి ఎస్ చైర్మన్ తోటా రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు శానం నిర్మల సత్యం పాల్గొని మాట్లాతూ.. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తుందని పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు సేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో ఐఎన్టిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుల్లూరు తిరుపతి, మండల మాజీ ప్రధాన కార్యదర్శి మైపా లాలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ రామచంద్రం, మండల యూత్ నాయకులు ఎల్ పి కిరణ్,శానం శంకరయ్య,గ్రామరైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 7** ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)రోహిత్ సింగ్ ఆదేశించారు సోమవారం రబి సీజన్ను పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. ప్రతి కేంద్రం పూర్తిస్థాయిలో పనిచేసే వరకు రెవెన్యూ వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై అధికారులు పర్యవేక్షణ చేస్తూ సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వా లన్నారు. రిజిస్టర్లో ఏర్పాటు చేయాలని కేంద్రాలకు కావలసినసామాగ్రిని సమకూర్చా లన్నారు. సంబంధిత అధికారులు కేంద్రాల ఏర్పాటుకు నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డిఓ గోపిరామ్,వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హథిరాం అధికారులు పాల్గొన్నారు.



## వెనుకబడిన తరగతుల కులాల యువత స్వయం ఉపాధితో ఆర్థిక పురోగతి సాధించాలి

### జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి,బి.రవీందర్

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 7** తెలంగాణ రాష్ట్రంలో వెనకబడినతరగతుల కులాలకు(బిసి,యంబిసి,ఈబీసీ,ఈడబ్ల్యూ.ఎస్) వర్గాలకు చెందిన నిరుద్యోగయువతకు స్వయం ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకొని తద్వారా ఆర్థిక పురోగతి సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించిందని జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమశాఖఅధికారి బి.రవీందర్ తెలిపారు. ఈపథకం క్రింద బి.సి యం.బి.సి, ఈబీసీ, ఈ.డబ్ల్యూ.ఎస్ వర్గాల ప్రజలు స్వయం ఉపాధి పథకాలకు దరఖస్తులను చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులుమీసేవ, నెట్ సెంటర్లో ఓబిఎంఎంఎస్ పోర్టల్ హెచ్టిటిపిఎస్://టీజిఓబిఎంఎంఎస్ న్యూ.సిజిజి.గౌట్.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకొని దరఖాస్తు ఫారం కాపీతో పాటు క్రింద తెలిపిన వాటిని జత చేసి గ్రామీణ యువత మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోను, పట్టణ యువత మున్సిపల్ కమీషనర్ కార్యాలయం లోను అందచేయాలన్నారు.(1)ఆధార్ కార్డ్(2)రేషన్ కార్డ్ ఆదాయ ధృవీకరణ పత్రం(3)కుల ధృవీకరణ పత్రం (తెలంగాణ ఏర్పడిన తర్వాత జారీ చేయ బడింది)(4) శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాల కోసం)(5)పట్టాదార్ పాస్‌బుక్ (వ్యవసాయ పథకాల కోసం) సదర%శీ% సర్టిఫికేట్ ( పి డబ్ల్యూ డీల కోసం) (6)పాస్‌పోర్ట్-పరిమాణ ఫోటోగ్రాఫ్ ఆన్లైన్లో దరఖస్తు చేసుకోవడం వీలు కానీఅభ్యర్థులు నేరుగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం, మున్సిపల్ కమీషనర్ కార్యాలయంకి వెళ్లి దరఖస్తు ఫారంలో స్వయంగా వివరాలు నమోదు చేసి పైన తెలిపిన సంబంధిత పత్రాలు జత చేసి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లేదా మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో ఇవ్వాలన్నారు. ఆన్లైన్, ఆఫ్ లైన్లో దరఖస్తు చేసినా కాపీని అభ్యర్థులు డౌన్లోడ్ చేసుకొని సంబంధిత పత్రాలు జత చేసి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లేదా మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో ఇవ్వవలసి ఉంటుందన్నారు. అభ్యర్థులు దయచేసి మధ్యవర్తుల వదంతులను నమ్మకుండా దరఖాస్తుపత్రాలనుకచ్చితంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం లేదా మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

## వల్మిడి ఘటనలో ప్రమాదానికి గురైన బాధితులను ఎమ్మెల్యే పరామర్శించి,ఆర్థిక సహాయం

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 07** జిల్లాలోని పాలకుర్తి మండలం వాల్మిడి శ్రీ సీతారాముల వారి కళ్యానోమహోత్సవం వేడుకలు పెద్ద ఎత్తున జరుగుతున్న సమయంలో, వడగాలి బీబత్సం కారణంగా గుడి ప్రాంగణంలో వేసిన టెంట్ కూలడంతో పలువురికి గాయాలవ్వగా,విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి బాధితుల ఇంటికి వెళ్లి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..బాధిత కుటుంబాలను కలిసి బాధితులకు సరైన వైద్య సేవలు అందించాలని,అలాగే ప్రభుత్వం నుంచి మరిన్ని సహాయ చర్యలు తీసుకోవాలని అధికారులకు, సంబంధిత ప్రతినిధులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి, ప్రభుత్వ అధికారులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా ఎర్రబెల్లికి ఆహ్వానం



**జనగామ-నవభూమి:** జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలో ఈ నెల 16 బుధవారం నుంచి ఆదివారం 20 వరకు జరుగు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున దివ్య కల్యాణ మహోత్సవ వేడకకు హాజరు కావాల్సిందిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు పర్వతగిరిలోని తన నివాసంలో ఆలయ పూజారి తమ్మల్ల వెంకటేశ్వర్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు సోమవారం కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో..కమిటీ సభ్యులు మునగాల ఉమాప్రకష్, కసార్ల సోమారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్, చింత రవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈదునూరి నరసింహారెడ్డి, చింత యాదగిరి, ఏల సుందర్, కారుపోతుల భిక్షపతి, తోటకురి కిష్టయ్య, జోగు సోమనర్సయ్య, శీల తిరుమలేశ్, బాషిపాక అబ్బయ్య, బొందుగుల సోమయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు లోడంగి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి



**భూపాలపల్లి,ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అనే దృష్టితో ప్రతీ దరఖాస్తు దారులకు న్యాయం చేయాలనే లక్ష్యం తో అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు.ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట సమయం లో స్పందించాలని సూచించారు.ప్రజలు అధికారులను నేరుగా కలిసే వేదిక ప్రజావాణి అని పేర్కొంటూ,ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరింఛి ప్రజల మన్ననలు పొందాలని,అదే ప్రతి ఉద్యోగ జీవితానికి ఆశీర్వాదం అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి, ఆర్డీఓ రవి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి : నన్నపనేని నరేందర్

**కరీమాబాద్ నవభూమి:** బీఆర్ఎస్ పార్టీ గత 25 ఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆశయాలకు అంకితమై పని చేస్తోందని, పార్టీ సాధించిన విజయాలు ప్రతి కార్యకర్త గర్వపడేలా ఉన్నాయని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాబోయే రజతోత్సవ మహాసభలను పురస్కరించుకొని 41వ డివిజన్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. రాబోయే రజతోత్సవ మహాసభలు ప్రతిఒక్క కార్యకర్తకు పండుగలా మారాలన్నారు. ఎల్కతుర్తిలో జరిగే ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తుమ్మలపల్లి రమేష్, ముఖ్య నాయకులు మహమ్మద్ అలీ, యాకూబ్ పాషా, బజ్జీలు రవి, అఫ్రీన్, బొల్లం సంజీవ, కారు శ్రీపాల్, అశోక్ పాల్గొన్నారు.

### అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం పాదయాత్ర

# కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా

- మూడు రోజుల్లో స్పష్టమైన ప్రకటన చేస్తామని ధర్నా వద్ద ప్రకటించిన అధికారులు
- ఈనెల11వరకు స్పష్టమైన ప్రకటన చేయకుంటే నేషనల్ హైవేను దిగ్బంధిస్తాం
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 7** అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం పాదయాత్రతో కలక్టరేట్ ఎదుట మహా ధర్నాను సోమవారం చేపట్టింది. జిల్లా కేంద్రంలోని బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్పై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం పార్టీపట్టణకమిటీ మండలకమిటీ ఆధ్వర్యంలో బాణాపురం ఇందిరమ్మ కాలనీ సిపిఎం దీక్షల శిబిరం నుండి కలెక్టర్ కార్యాలయంవరకువందలాది మంది సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాదయాత్ర నిర్వహించి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు ఈసందర్భంగా కళా కారులు డప్పుచప్పులు కోలాట నృత్యాలతో ఆకట్టుకున్నారు పాదయాత్రను సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు జెండాఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా సిపిఎం శ్రేణులు ఎర్ర జెండాలతో కలెక్టరేట్ ప్రా%శీ%తాన్ని ఎరుపెక్కించారు ఈసందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సంబంధిత ఎన్ హెచ్ అధికారులతో ధర్నా వద్ద మాట్లాడించారు ఎన్ హెచ్ అధికారులు మాట్లాడిన తీరు అభ్యంతరకరంగా ఉండడంతో సిపిఎం శ్రేణులు తీవ్రంగా మండిపడ్డారు దీంతో జిల్లా కలెక్టరేట్ చాంబర్లో ఉన్న జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఇతర ఉన్నతాధికారులతో సిపిఎం ప్రతినిధి బృందం చర్చలు జరిపింది దీంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో చర్చించుకొని మూడు రోజులలో సిపిఎం చేపట్టిన దీక్షా శిబిరం వద్దకు వచ్చి ప్రకటన చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు ఈవిషయాన్ని ధర్నా శిబిరం వద్ద ఎన్ హెచ్ ఏఈ వెంకటేష్ ప్రజల సమక్షంలో మాట్లాడి తెలియజేశారు కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ, నేషనల్ హైవే అథారిటీ అధికారుల అనాలోచిత నిర్ణయం ఫలితంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద 72 రోజుల నుండి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగు తుందన్నారు ఈక్రమంలో సంబంధిత ప్రభుత్వ ఉన్నత అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే ఎంపీలకు తెలియ జేసినప్పటికీ కనీసం పట్టించుకోకపోవడం ప్రజల పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు నేషనల్ హైవే అథారిటీ డిఈ బాధ్యతారాహిత్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా మాట్లాడడం మానుకోవాలన్నారు ప్రమాద స్థలమని గుర్తించినప్పుడు ఆలోచించుతా%శీ% అని మాట్లాడడం సమంజసం కాదన్నారు ప్రజలు చనిపోతేనే ప్రమాద స్థలమని గుర్తిస్తారా? అని నిలదీశారు నిత్యం రద్దీగా వివిధ గ్రామాలకు లింకు రోడ్డుగా ప్రధాన రహదారిగా ఉన్నటువంటి ఈ రోడ్డు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని సుమారు పదివేల మంది ప్రజలకు అండర్ పాస్ బ్రిడ్జి ఉపయోగపడుతుందన్నారు అభివృద్ధి ప్రజలకు ఉపయోగపడేలా తగిన ప్రణాళిక రూపొందించాలి జాతీయ రహదారులు నిర్మాణం చేస్తున్నప్పుడు స్థానిక ప్రజలకు ఆటంకం లేకుండా రోడ్లు నిర్మాణం చేసేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు బాధ్యత రాహిత్యంగా ఇష్టారాజ్యంగా వ్యవహ రించడం వలన ప్రజలకు తీరని నష్టం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని సంబంధిత అధికారులు వాస్తవాలను గ్రహించాలని అన్నారు అండర్ పాస్ బ్రిడ్జినిర్మాణం జరిగేంతవరకుప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసే అంతవరకు సిపిఎం పార్టీ ప్రజా ఆందోళనలు కొనసాగుతాయని అన్నారు.. ఈనెల 11 వరకు దీక్షా శిబిరం వద్దకువచ్చి జిల్లా ఉన్నతాధికారులు స్పష్టమైన ప్రకటన చేయకపోతే జాతీయ రహదారిని వందలాది మందితో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సుంచు విజేందర్ బోడ నరేందర్ భూక్య చందు నాయక్ చిట్యాల సోమన్న ఎండి అజారుద్దీన్ బిట్ల గణేష్ సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం బాల్నే వెంకటమల్లయ్య పల్లెర్ల లలిత మంగ బీరయ్య బొట్ల శ్రావణ్ బూడిది ప్రశాంత్ పాము కుంట్ల చందు ధరావత్ మహేందర్ భూనాద్రి వెంకటేష్, ఎర్ర రజిత జయ ఎండి గౌసియా నాజియా చీర రజిత మల్లేష్ అంజయ్య యాకయ్య శివ అంజమ్మ పద్మ వసంత నీలిమ మమత సుగుణ హరీష్ సంపత్ ఎల్లయ్య సైదులు విజేందర్ మధు సిద్ధమ్మ పారిజాత రేణుక మానస స్వప్న లావణ్య మతం సాయిప్రసాద్ మల్లేష్ రాజు ఉపేందర్ సుధాకర్ మునీర్ తదితరులు పాల్గొన్నారు

### మహాముత్తారం నుండి వజినపల్లి వరకు నూతన

# డాంబర్ రోడ్డు మంజూరు చేయాలి

**మహాముత్తారం ఏప్రిల్ 7 నవభూమి:** మహాముత్తారం మండలం నుండి వజినపల్లి వెళ్లే మార్గంలో రహదారి పూర్తిగా దెబ్బతిని రవాణాకు ఆటంకం కలుగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి చేరుకోవాలంటే చుట్టుపక్కల గ్రామాలు అయిన వజినపల్లి, ములుగుపల్లి, స్తంభంపల్లి, పోలారం గ్రామాల ప్రజలకు ఎంతో ఇబ్బంది ఏర్పడుతుందంటున్నారు. ఇటు మహాముత్తారం నుండి గారెపెల్లి కి వెళ్లే వాళు కూడా ఈ మార్గంలో వెళ్లడానికి జంకుతున్నారు. అడుగడుగునా రోడ్డంతా గుంతలు ఏర్పడి ధ్వంసమైన రహదారిలో ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారు. దాదాపు 6 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రోడ్డు కనీసం ఒక్క కిలోమీటర్ కూడా సరిగ్గా లేదు, గత సంవత్సరం భారీ వర్షాల కారణంగా అలుగువాగు రోడ్డు పూర్తిగా తెగిపోతే దాన్ని అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేశారు, కానీ శాశ్వత పరిష్కారం చేయలేకపోయారు. ప్రభుత్వ అధికారులు మరియు రాజకీయ ప్రజా ప్రతినిధులు రానున్న వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అలుగువాగు వద్ద హై లెవెల్ వంతెన నిర్మించాలని మహాముత్తారం నుండి వజినపెల్లి వరకు నూతన డాంబర్ రోడ్డు మంజూరు చేయాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మరియు మండల ప్రజలు కోరుతున్నారు.



